నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
బుధవారం | 17 జనవరి 2024 | www.navatelangana.com

విద్యుత్ తీగలపై పతంగి తీస్తూ యువకుడి మృతి



నవతెలంగాణ - ఝరాసంగం

సంగారెడ్డి జిల్లాలో సంక్రాంతి పండుగ పూట విషాదం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. సోమవారం ఝరాసంగం మండలం పొట్‌పల్లి గ్రామంలో గాలిపటం ఎగరవేస్తూ యువకుడు బందమిధి శివకుమార్(22) కరెంట్ షాక్ కొట్టి మృతి చెందాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా శివకుమార్ తన ఇంటి వద్ద గాలిపటం ఎగురవేశాడు. గాలిపటం ఎగురుకుంటూ వెళ్లి విద్యుత్ తీగలకు ఇరుక్కుంది. దీంతో శివకుమార్ గాలిపటాన్ని తీసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. శివ చేతులు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించేలోగా మార్గమధ్యంలోనే అతడు ప్రాణాలు విడిచాడు. పండగ పూట ఎంతో ఉల్లాసంగా ఆడుతున్న తమ కుమారుడు కండ్ల ముందే విగతజీవిగా మారడంతో తల్లిదండ్రుల బాధ వర్ణానాతీతం. ఆ దృశ్యం చూసినవారిని కూడా కంట తడి పెట్టించింది. ఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

చక్రధర్‌గౌడ్‌పై 40కిపైగా కేసులు



నవ తెలంగాణ - సిద్దిపేట

బీజేపీ నుంచి బీఎస్‌పీలోకి వెళ్లి అక్కడి నుంచి కాంగ్రెస్‌లో చేరిన చక్రధర్‌గౌడ్‌పై 40పైగా కేసులు ఉన్నాయని, ముఖ్య నాయకులకు సమాచారం లేకుండా అతన్ని పార్టీలో చేర్చుకోవడం మంచిది కాదని కాంగ్రెస్ నాయకులు బొమ్మల యాదగురి, ఖలీమొద్దీన్, నాయిని నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం వారు గాంధీ భవన్‌లో టీపీసీసీ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్సీని కల్సి చక్రధర్‌గౌడ్‌ను పార్టీలో చేర్చుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బిక్షపతి, బర్మా రాంచంద్రం, అంజిరెడ్డి, మల్లారెడ్డి, రాజ నరేందర్, వహీద్ ఖాన్, మున్నా, అక్బర్ , సీను, రమేష్,, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇటుకబట్టీల్లో మగ్గుతున్న బాల్యం



- యథేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ ఇటుక బట్టీల దందా
- బాల కార్మికులుగా మారుతున్న చిన్నారులు
- చిన్నఘణపూర్ శివారులో పుట్టుకొస్తున్న బట్టీలు

నవతెలంగాణ- కొల్చారం

ఇటుక వ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. అధికారుల అండతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా మితిమీరి పోతున్నారు. అక్రమ వ్యాపారులను అడ్డుకునే అధికారులే అండగా నిలిస్తే వారిని అడ్డుకునేదెవరని కొందరు ప్రశ్నిస్తున్నారు. పొట్టకూటి కోసం తమ నివాస ప్రాంతాలను వదిలి భార్య బిడ్డలతో కలిసి ఇటుక బట్టీల్లో పనిచేస్తూ పొట్ట పోసుకుంటున్నారు. కార్మికులు తమ పొట్ట చేత పట్టుకుని పొరుగు రాష్ట్రాలు ఆంధ్ర, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన వారు ఇటుకలు తయారు చేసే పనిలో చేరి అక్కడే నివాసముంటారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు వెట్టిచాకిరీ చేసినా ఇటుక బట్టీల యజమానులు కనీస వేతనం చెల్లించకుండా శ్రమదోపిడీకీ పాల్పడుతున్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నఘణపూర్ శివారులో యథేచ్ఛగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. ఇటుక బట్టీల్లో ప్రభుత్వ భూముల నుంచి మట్టిని దోచి ఇటుకలు తయారు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు పాతర వేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తూ వ్యాపారులు లక్షల్లో లాభాలు గడిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను పనుల్లో పెట్టుకుని నామమాత్రంగా కూలీ చెల్లిస్తూ పనులు చేయించుకుంటూ కార్మికుల బతుకులకు రక్షణ కల్పించడంలో ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఇటుక బట్టీలను సందర్శించి పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు అక్రమార్కులపై తగుచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నిబంధనలకు పాతర

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీలు నిర్వహించాలంటే ముందుగా గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారుల వద్ద అనుమతులు పొందాలి. ప్రజల నివాస ప్రాంతానికి 1కిలో మీటరు దూరంలో ఏర్పాటు చేయాలి. పంట పొలాలకు కనీసం వంద మీటర్ల దూరంలో ఉండాలి. ప్రధాన రహదారికి 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలి. కానీ ఇవేమి పాటించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

బట్టీల్లో మగ్గుతున్న బాల కార్మికులు

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కార్మికుల పిల్లలు చదువులకు దూరమై ఇటుక బట్టీల్లో వారితో పాటు బాల కార్మికులుగా మారిపోతున్నారు. సెలవుల్లో ఆడుతూ పాడుతూ గడపాల్సిన చిన్నారులు ఇటుక బట్టీల్లో కూలీలుగా మగ్గిపోతున్నారు. బాలకార్మికులను పనుల్లోకి తీసుకుంటే ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 2 లక్షల వరకు జరిమానా విధిస్తామని న్యాయస్థానం, కార్మిక శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూళనపై ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు వివిధ రకాలుగా అవగాహన కల్పించినా వ్యాపారుల్లో మాత్రం మార్పురావడం లేదు. బాలకార్మికులతో పనిచేయించడం చట్టరీత్యా నేరమని తెలిసినా కూడ వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.



సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలి

ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి మోహన్‌రెడ్డి

నవ తెలంగాణ రాయపోల్



పండుగలు, తెలుగు సంస్కృతి సంప్రదాయాలను రాబోయే తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కొన్ని సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని వాటిని రాబోయే తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత చెడు మార్గాలలో వెళ్లకుండా మంచి మార్గాలను అన్వేషించి వాటిపై మక్కువ పెంచుకోవాలన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మహిళలు గ్రామాలలో ఉదయం నుంచే ఇంటి ముందు గొబ్బెమ్మలు పెడుతూ సుందరంగా అలంకరించారు. ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా పేర్చిన బతుకమ్మలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. కావున సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. రోజురోజుకు మన దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని వారిని కాపాడే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అలాగే సంప్రదాయ విలువలను నేటితరానికి తెలియజేయాలని సూచించారు. సుందరంగా రంగవల్లులను అలంకరించిన వారిలో మొదటి బహుమతి బైండ్ల శ్రీకన్య రూ.1,500,రెండవ బహుమతి పంబాల దీపిక రూ.1,000, తృతీయ బహుమతి భాగన్నగారి సంజన రూ.800 అందించారు. అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొన్న 79 మంది మహిళలకు ప్రోత్సాహకంగా నగదు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు అనురాగ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నరసింహా రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, ప్రవీణ్, ప్రశాంత్, గ్రామస్తులు మాధవి, కవిత, శ్రీలత, అరుణ, కళ్యాణి, నాగమణి, వెంకటేష్, రవీందర్, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కొత్త నాటకం





- చేర్యాల పెద్ద చెరువు సుందరీకరణ పేరుతో నిధులు, మత్తడి స్థలాన్ని కాజేసే యత్నం
- చేర్యాల తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి
- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

'చేర్యాల ఎమ్మెల్యే గా 2004లో గెలిచిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేర్యాల పెద్ద చెరువును సుందరీకరించి మినీ ట్యాంక్ బండ్‌గా మార్చుతానని చెప్పి 2009 ఎన్నికల్లో ఓడిపోయే వరకు చెరువును పట్టించుకోకపోవడంతో పాటు 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలు పట్టించుకోలేదు. గత శుక్రవారం చేర్యాల పెద్ద చెరువు కట్టను పరిశీలించారు. చెరువు కట్టను సుందరీకరిస్తామని కొత్త నాటకానికి తెర తీశారు' అని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శించారు. మంగళవారం సీపీఐ(ఎం) బృందం చేర్యాల పెద్ద చెరువు కట్టను పరిశీలించింది. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి విలేకరులతో మాట్లాడారు. చెరువు కట్ట సుందరీకరణకు రూ.2.95 కోట్ల అంచనాతో జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బావమరిది సంపత్ రెడ్డి పేరున కాంట్రాక్టు అగ్రిమెంట్ చేశారని, దానిని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఇద్దరు కుమ్మక్కై కట్ట సుందరీకరణ పేరుతో చెరువు మత్తడి స్థలంతో పాటు నిధులను కాజేసే పనులకు తెగబడ్డారని ఆరోపించారు. కొమురవెల్లి మల్లన్న చెరువు కట్ట సుందరీకరణ రూ. 2.96 కోట్ల అంచనాతో కాంట్రాక్టు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడు రాకేష్ రెడ్డి పేరుతో అగ్రిమెంట్ అయ్యి ఉన్నదని, ఈ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు కలిసి చేర్యాల ప్రాంతాన్ని దోచుకోవడానికి ప్రజల్ని మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చేర్యాల తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

గత శుక్రవారం కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేర్యాల పెద్ద చెరువు కట్ట పరిశీలన కోసం వెళ్తే చేర్యాల తహసీల్దార్ ఆయన వెంట ఎలా వెళ్లారని ఆముదాల మల్లారెడ్డి ప్రశ్నించారు. రాజకీయ పార్టీ పరిశీలనకు వెళ్లిన చేర్యాల తహసీల్దార్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలు చేయాలని హితువు పలికారు. తహసీల్దార్‌పై ఉన్నతాధికారులు విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చేర్యాల ప్రాంత ప్రజలు ఈ మాజీ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతి, కబ్జాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని కోరారు. అవినీతి, కబ్జాలకు వ్యతిరేకంగా, ఈ ప్రాంతం అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో, దాసరి ప్రశాంత్, పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, తేలు ఇస్తారి, దర్శనం రమేష్,రేపాక కుమార్, ఆముదాల నర్సిరెడ్డి, పొనుగోటి శ్రీనివాసరెడ్డి, మేర్గోజు ప్రవీణ్, ఆముదాల రంజిత్ రెడ్డి, బోదాసు మల్లయ్య దాసరి చక్రపాణి,మేర్గోజు రామచంద్రం, దాసరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న మైనార్టీ నాయకులు



నవతెలంగాణ-కోహెడ

అసెంబ్లీ ఎన్నికలలో హుస్నాబాద్ ప్రాంతం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మంత్రి పొన్నం ప్రభాకర్ గెలుపు పట్ల మంగళవారం జమ్మికుంట బిజిగిరి షెరీఫ్ దర్గాలో కోహెడ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అంకూస్ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతం అభివృద్ధి చెందేందుకు పొన్నం కృషిచేస్తున్నారన్నారు. ఆయన భారీ మెజార్టీతో విజయం సాధించి రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రిగా పార్టీలో కీలకపాత్ర పోషించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట మైనార్టీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు రుణాల పేరుతో ఘరానా మోసం

మోసం చేస్తున్న భార్యా భర్తల అరెస్టు

నవ తెలంగాణ -రాయపోల్

తక్కువ డబ్బులు చెల్లించి తక్కువ రోజుల వ్యవధిలోనే పది రెట్లు చెల్లిస్తామని, రుణాలు ఇస్తామని ప్రైవేట్ ఫైనాన్స్ పేరుతో ఘరానా మోసం చేస్తున్న భార్యాభర్తలను అరెస్టు చేసినట్లు బేగంపేట ఎస్సై అరుణ్ తెలిపారు. ఇటీవల ఆన్లైన్ రుణాలు తక్కువ డబ్బులకే ఎక్కువ డబ్బులు చెల్లిస్తామని, ఓటిపి పేరుతో ఇలా రకరకాల సైబర్ నేరాలు అధికమవుతున్నాయని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొల్తుర్ గ్రామానికి చెందిన భార్యా భర్తలు భాగవతం శివశంకర్, భాగవతం శశికళ ఇద్దరు జనవరి 2022 సంవత్సరంలో శామీర్‌పేట్ నిధి లిమిటెడ్‌ను ఎలాంటి ప్రభుత్వ అనుమతి, లైసెన్స్ లేని కంపెనీని గజ్వేల్, సిద్దిపేట, ములుగు, కందుకూరు, దేవరకొండ, నల్గొండ ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. ఆ కంపెనీ ద్వారా చిట్టీలు, రుణాలు ఇప్పిస్తామని చెపుతూ రెండు స్కీములను ప్రవేశపెట్టారు. వారి వద్ద ఎవరైనా కొన్ని డబ్బులు కడితే 45 రోజుల తర్వాత అందుకు వాళ్ళ కట్టిన దానికి పది రేట్ల డబ్బులు చెల్లిస్తామని, నేరుగా వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని చెక్కులు ఇస్తారు. ఎవరికైనా వ్యక్తిగత రుణాలు కావాలంటే వారికి కావాల్సిన డబ్బుకు 10 శాతం డబ్బులేని బాధితుల వద్ద తీసుకొని 6 నెలల తర్వాత వారికి రుణాల డబ్బులు ఇస్తామని చెబుతున్నారు. మోసపూరితంగా బాధితులకు డబ్బులు ఇవ్వకుండానే మొత్తం డబ్బులు ఇచ్చినట్లుగా బాధితుల చేత బాండ్ పేపర్‌పై రాసుకొని వారు తీసుకున్న డబ్బులు కట్టలేని పక్షంలో ఇళ్లుగానీ, స్థలాలుగానీ ఆ కంపెనీ పేరు మీద ఉండేటట్లు రాయించుకుంటారు. బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్కల్ గ్రామానికి చెందిన పిట్ల కృష్ణ, ఇంటేసుక నర్సవ్వ, పిట్ల చిన్న వెంకటయ్య, మర్కంటి రాజు, దొనేపల్లీ లింగం తదితరుల దగ్గర మొత్తం రూ.2.60 లక్షలు తీసుకుని అందుకు పది రెట్లు 45 రోజుల తర్వాత తిరిగి చెల్లిస్తామని చెప్పారు. డబ్బు ఇవ్వకుండా వారిని మోసం చేశారు. బాధితులు బేగంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బేగంపేట ఎస్ఐ అరుణ్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. చివరకు భాగవతం శశికళ భాగవతం శివశంకర్ నిందితులిద్దరిని అరెస్టు చేసి వారిద్దరి దగ్గర శామీర్ పేట్ నిధి లిమిటెడ్ కి సంబంధించిన రికార్డ్స్, బాండ్లను, స్టాంప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించామని తెలిపారు. రుణాల పేరుతో గ్రామాలలోకి వచ్చి డబ్బులు ఇస్తామని, రెట్టింపు డబ్బులు చెల్లిస్తామని రకరకాల మోసాలతో తిరిగే వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. వారికి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని తెలిపారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

రాయపోల్‌లో పండుగ పూట విషాదం

అప్పన్న హస్తం కోసం ఎదురుచూపు

నవ తెలంగాణ- రాయపోల్



తండ్రి గుండెపోటుతో మృతి చెందగా కూతురు తలకొరివి పెట్టిన హృదయ విషాదకర సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు కుటంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కుర్మ అనిల్ కుమార్, జ్యోతి భార్యా భర్తలు. వీరికి ఇద్దరు కూతురులు పూజ, తేజశ్రీ ఉన్నారు. అనిల్ కుమార్ చిన్నప్పటి నుండే కష్టపడి బతికేవాడు. కూలీ పనులు చేసుకుంటూ బతుకు వెల్లదిశాడు. గ్రామంలో బతుకుదెరువు లేకపోవడంతో కొల్తూర్ గ్రామానికి వలస వెళ్లారు. అక్కడ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల అనిల్‌కుమార్ తన తల్లి వద్దకు వెళ్లాడు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఒకసారి గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందాడు. సోమవారం గ్రామంలో అనిల్‌కుమార్ అంత్యక్రియలు నిర్వహించారు. అనిల్ కుమార్ పెద్ద కూతురు పూజ తలకొరివి పట్టిన హృదయపూర్వక సంఘటన గ్రామస్తులందరినీ కంటతడ పెట్టించింది. అందరితో కలిసిమెలిసి ఉండే అనిల్ కుమార్ అనతి కాలంలోనే అనంత లోకాలకు వెళ్లిపోవడంతో మిత్రులు గ్రామస్తులు తీవ్ర విచారణ వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన అనిల్ కుమార్ మృతి చెందడం వల్ల ఇద్దరు కూతుర్లు తండ్రి లేనివారయ్యారు. వారికి తండ్రి కన్నీళ్లు మిగిల్చి వెళ్లిపోవడం చాలా బాధాకరమని అంటున్నారు. ఇద్దరు ఆడ పిల్లలను మానవతవాదులు ఆదుకొని అండగా నిలవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

క్రికెట్ పోటీల ముగింపు

నవ తెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ మండలం అహ్మదీపూర్‌లో మండల స్థాయి క్రికెట్ పోటీలను మంగళవారం ముగించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, అనంత రాములుచారి, నాగరాజు మాట్లాడుతూ పది సంవత్సరాల నుంచి కొల్గూర్, పిడిచేడు వెంకటరావుపేట్, సింగాటంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చి క్రికెట్ క్రీడల్లో పాల్గొన్నారని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. విన్నర్‌గా కోలుగురు గ్రామం ద్వితీయ బహుమతి అహ్మదీపూర్ గ్రామానికి తృతీయ బహుమతి కిష్టాపూర్ గ్రామానికి రావడం జరిగింది. ఓడిపోయిన వారు మరింత ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. క్రీడల్లో యువత ముందు వరుసలో ఉండలని అన్నారు... అదే విదంగా కార్యక్రమనికి సహకారాన్ని అందచేసిన దాతలకు ఘనంగా సన్మానించారు.. సహకారాన్ని అందచేసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, అన్నవేల్లి మల్లికార్జున, ఎల్లం, కనకారాజు, శేఖర్, జనార్ధన్ రెడ్డి, ప్రభాకర్, మాదిజి శ్రీనివాస్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

దేవాలయాల్లో దొంగతనం చేసిన నిందితుడి అరెస్ట్

నవతెలంగాణ పాపన్నపేట

దేవాలయాల్లో దొంగతనాలు చేస్తున్న నిందితుడు వడ్డే దుర్గేష్(31), ఎల్లంపల్లి గ్రామం టేక్మాల్ మండలం మెదక్ జిల్లాకు చెందిన వ్యక్తి 3 నెలలుగా దేవాలయాలలో గుడి తలుపులను పగల గొట్టి హుండీ, సీసీ కెమెరాలను ఇతర వస్తువులను దొంగిలిస్తూ వాటిని అమ్ముకుంటూ జీవిస్తున్నారు. ఆ వ్యక్తిని పోలీసులు పట్టుకుని విచారించగా అతను కొల్చారం మండలం లోని చిన్నఘనపూర్ గ్రామంలో ఎల్లమ్మ గుడిలో గత సంవత్సరం అక్టోబర్ నెలలో దుంపల కుంట తండా గ్రామంలోని సేవలాల్ గుడిలో గత సంవత్సరం నవంబర్ నెలలో పాపన్న మండలంలోని నార్సింగి గ్రామం లోని ఎల్లమ్మ గుడి, దారి దేవుడి గుడిలో ఈ సంవత్సరం జనవరిలో దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి సీసీ కెమెరా డీవీఆర్ బాక్స్, ఆమ్ప్లి వైర్, సౌండ్ బాక్స్ స్వాధీన పరచుకొని మంగళవారం రిమాండ్‌కు తరలించారు. చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న పాపన్నపేట, కుల్చారం ఎస్ఐలను, సిబ్బంది, ఏఎస్ఐ గాలయ్య, పిసి దుర్గాప్రసాద్, బసవరాజ్‌లను మెదక్ డీస్పీ ఆర్‌వీ ఫణిదర్ అబినదించారు.



ఆదర్శ పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-రాయికోడ్

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6,7,8,9,10వ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆ పాఠశాల ప్రిన్సిపల్ రజిని కుమారి తెలిపారు. 2023-2024 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు బోనఫైడ్ సర్టిఫికెట్‌తో సేవా సెంటర్లలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులకు వచ్చే నెల 22వ చివరి తేదీ అన్నారు. 07- 04-2024 ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 6వ తరగతి పరీక్ష ఉంటుంద న్నారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు 7, 8 ,9,10వ తరగతి ప్రవేశ పరీక్ష ఉంటుదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పిహెచ్ఎస్సీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125, ఓసీ విద్యార్థులకు రూ.200 పరీక్ష ఫీజు చెల్లించి.. www.telanganams.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాల న్నారు. దరఖాస్తు పత్రంతో పాటు బోనఫైడ్, ఆధార్‌కార్డ్, కులం ,ఆదాయపత్రాలు, రెండు పాస్ ఫోటోలు జత చేసి పాఠశాలలో అందజేయాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
బుధవారం | 17 జనవరి 2024 | www.navatelangana.com

ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపాల్టీలో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరిపారు. కాగా అన్ని పరిశ్రమలు మూడ్రోజుల పాటు సెలవు దినాలు ప్రకటించడంతో కార్మికులు, ఉద్యోగులు, రాజకీయ నేతలు పండుగను ఆనందంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, రాజకీయ నేతలు సైతం పతంగులు ఎగురవేశారు. ఎప్పుడూ బిజీగా ఉండే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ చంద్రారెడ్డి తన మనవళ్లతో పంతంగులు ఎగురవేశారు.



అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, అధికారులు సమిష్టిగా పనిచేసి ఆయా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ఎస్‌డిఎఫ్ పనులు, మన ఊరు మనబడి, సబ్ సెంటర్లు, గ్రామపంచాయతీ భవనాలు తదితర పనుల పురోగతిపై కలెక్టర్ ఆయా ఇంజనీరింగ్ శాఖల వారీగా సమీక్షించారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, టీఎస్ఎ మ్ ఐడీసీ, ఇరిగేషన్, ఈ డబ్ల్యూ ఐడిసి ద్వారా చేపట్టిన పనులను పూర్తయిన పనుల వివరాలు, పురోగతిలో వున్నవి, ఇంకా ప్రారంభిం చనివి, అందుకు గలకారణాలు, ఎఫ్ టి ఓలు జనరేట్ చేసినవి, తదితర వివరాలను సంబంధిత అధికారులతో కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, పీహెచ్సీలు, ఎం సి హెచ్, సబ్ సెంటర్ల పనులు, విద్యాశాఖకు సంబంధించి మన ఊరు మనబడి పనులను త్వరితగతిన పూర్తయ్యేలా వేగవంతం చేయాలని సూచించారు. పూర్తయిన భవనాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ కింద చేపట్టిన ఆయా పనులలో పురోగతిలో ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయాలని, పెండింగ్ వాటిపై ప్రత్యేక దృష్టి సారించి గ్రౌండింగ్ చేయాలని సూచించారు. స్పెషల్ డెవలప్మెంట్ పథకంలో మంజూరైన నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలన్నారు. సబ్ సెంటర్లు, గ్రామపంచాయతీ భవనాలపై దృష్టి పెట్టి పూర్తి చేయాలని హితువు పలికారు. ఎన్నికల కోడ్ వచ్చే లోపు అన్ని పనులు ప్రారంభించాలని, పురోగతిలో ఉన్న పనులను వేగవంతం చేయాలని, టెండర్స్ అన్ని పూర్తి కావాలని ఆయా శాఖల ఇంజనీర్లకు తెలిపారు. ఏవేని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కాంట్రాక్టర్ల ను కోఆర్డినేట్ చేసుకుని పని చేయించాలని, అన్ని పనులు ప్రారంభం కావాలన్నారు. జరుగుతున్న పనులు నాణ్యతగా ఉండాలని స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. పనుల పురోగతిపై రెగ్యులర్గా సమీక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీఎంఎస్‌హెచ్ఓ డాక్టర్ గాయత్రీ దేవి, జీజీహెచ్ సూపరింటెంట్ డాక్టర్ అనిల్ కుమార్, డిసిహెచ్ ఎస్ డాక్టర్ సంగారెడ్డి, పంచాయతీరాజ్, ఆర్అండ్ బి, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, ఈడబ్ల్యూఐడీసీ, టీఎస్ ఎంఐడీసీ ఈఈలు, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన నలుగురు యువకులు అరెస్ట్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణ పరిధిలోని బస్తాపూర్ వద్దగల రోడ్డుపై గొడవపడి పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన 4 యువకులను అరెస్ట్ చేసే రిమైండర్ తరలించినట్టు జహీరాబాద్ సీఐ బి.రాజు తెలిపారు. విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా పంచ కళ్యాణం నోముల మహోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాల యంలో ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవి మహా సంస్థాన్ ఆధ్వర్యంలో పంచ కళ్యాణ నోముల మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తోపాజి అనంత కిషన్,ఉపాధ్యక్షుడు మేడం రాధా కిషన్,మహిళా సంఘం అధ్యక్షురాలు మాలతి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఇలింతల రాజు, కోశాధికారి జులకంటి మల్లేశం,ఆలయ కమిటీ సభ్యులు విద్యా సాగర్, జూలకంటి బుచ్చిలింగం, బుస శివకుమార్, ట్రెజరర్ కృష్ణవేణి, కార్యదర్శి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో సంక్రాంతి పండగ



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో సంక్రాంతి పండుగను సోమవారం ఘనంగా జరిపారు. మహిళలు తమ ఇళ్ళ ముందు కొత్త కొత్త ముగ్గులను వేశారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా పురుషులు గాలిపటాలను ఎగురవేశారు.

చీలపల్లిలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని చీలపల్లిలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు గొంగళ్ళ రాజు ఆధ్వర్యంలో గత రెండ్రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ఫైనల్‌లో కాంత్ టీం, బేలూర్ శ్రీనివాస్ టీంలు తలపడగా.. కాంత్ టీం విజయం సాధించింది. బేలూర్ శ్రీనివాస్ రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. ఆటల్లో ఓటమి చెందినంత మాత్రాన అధైర్య పడొద్దన్నారు. ఓటమి గెలుపునకు నాంది అన్న విషయాన్ని క్రీడాకారులు గ్రహించాలన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాంశాల్లో క్రీడాకారుల తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే మంచి ఫలితాలను సాధించగలుగుతారన్నారు. అనంతరం టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులు బీరప్ప, మల్లేశం, నవీన్‌లను అభినందించారు. అంతకు ముందు క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న పాటిల్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధారుఢ్యం కలుగుతుందని డీవైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ అన్నారు. డివైఎఫ్ఐ మరియు మైకోడ్ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వ హించారు. అయితే ఈ టోర్నమెంట్‌లో నాలుగు జట్లు రావడం పాల్గొనగా.. మొదటి బహుమతి నగేష్ టీంకు రాగా సర్పంచ్ సునీత సుధాకర్ చేతుల మీదుగా అందజేశారు. అంజి టీం రెండో బహుమతి సాధించగా.. తున్నూర్ సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి అందజేశారు. బెస్ట్ ప్లేయర్ బహుమతి బీఆర్ఎస్ మండల ఉపా ధ్యక్షులు రాజ్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవై ఎఫ్ఐ నాయకులు సాయిలు, రాహుల్, మైకోడ్ యూత్ సభ్యులు సంగారెడ్డి పాల్గొన్నారు.

భూతగాదాలో గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోహీర్

డిసెంబర్ 12న మన్యాలపల్లి గ్రామంలో ఓ భూ వివాదమై గొడవ జరగ్గా ముగ్గురు గాయపడ్డారు. వారిలో కోహీర్ గ్రామానికి చెందిన బర్కత్ అలీ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందినట్టు ఎస్ఐ విట్టల్ తెలిపారు.

పట్టుబడిన పేకాటరాయుళ్లు..

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మేళాసంఘం గ్రామ శివారులో గల ఒక హెూటల్‌లో పేకాట ఆడుతున్న సుమారు పదిమందిని స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి దగ్గరి నుంచి కొంత నగదు, సెల్‌ఫోను, ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకుని.. వారిపై కేసు నమోదు చేసినట్టు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సిద్ధివినాయక ఆలయ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ సిద్ధివినాయక ఆలయ జయంతి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజైన సోమవారం నిర్వహించిన కార్యక్రమా ల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. గర్భగుడిలో ఎమ్మెల్యే మడి ఆచరించి.. కుటుంబ సమేతంగా వేద మంత్రాలతో ఆర్తి సమర్పించి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. శాలువా, పూలమాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.మొదటిసారిగా ఎమ్మెల్యే ఆలయానికి రావడంతో న్యాల్కల్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై.. శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిర్జాపూర్ (ఎన్)భాస్కర్‌రెడ్డి, రేజింతల్ శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, పీఎస్‌సీఎస్ చైర్మెన్ జగన్నాథ్‌రెడ్డి, సామేల్, బల్వంత్‌రెడ్డి, విఠల్, డా.అశోక్, శివ రాజ్‌పాటిల్, విలాస్‌రెడ్డి, సిరాజుద్దీన్ కార్యకర్తలు ఉన్నారు.

అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

ప్రజా వాగ్గేయ కారుడు జయరాజ్

చందంపేటలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-జోగిపేట



అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ప్రజా వాగ్గేయకారుడు జయరాజ్ అన్నారు. అందోల్ చందంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని జయరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే ప్రస్తుతం రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయన్నారు. త్రివర్ణ పథకాన్ని రూపొందించినది పింగళి వెంకయ్య అని, అందులోని అశోక చక్రాన్ని అంబేద్కర్ సృష్టి ంచారన్నారు. అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని, ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సామాజిక కార్యకర్తగా, రాజ కీయ నేతగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. భారత రాజ్యాం గాన్ని రచించిన కమిటీ నాయకత్వం వహించిన ఘనత అంబేద్కర్‌కే సొంతం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, జడ్పిటిసి కే. రమేష్, మార్కెట్ మాజీ చైర్మెన్ నారాయణ, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్, అందోల్ నియోజకవర్గం అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మొగులయ్య, దళిత సంఘాల నాయకులు సంజీవయ్య, సత్యనారాయణ, దేవదాస్, రాజు, ప్రసాద్, నాయకులు పులేందర్, మల్లేశం,సలీం, వీరేశంగౌడ్,రాములు తదితరులు పాల్గొన్నారు.

వార్డు ప్రజలకు క్యాలెండర్‌లు పంపిణీ



నవతెలంగాణ-జోగిపేట

2024 నూతన సంవత్సర క్యాలెండర్‌లను 17వ వార్డు ప్రజలకు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు సోమవారం పంపిణీ చేశారు. వార్డుకు సంబంధించి నూతనంగా తయారు చేయించిన క్యాలెండర్లను ప్రతి ఇంటికి తిరుగుతూ అందజేశారు. వార్డు ప్రజలకు సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు, దారంతో కూడిన చర్కాలను అందజేసి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డు ప్రజలు సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నూతనంగా తయారుచేసిన క్యాలెండర్ వార్డు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

అయ్యప్ప స్వామి ఆభరణాల శోభాయాత్ర

నవతెలంగాణ-సంగారెడ్డి



శబరి గిరీశుడు శ్రీ అయ్యప్ప స్వామి ఆభరణాల శోభాయాత్రను సంగారెడ్డి పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సాహితీ రాము అయ్యప్ప గురుస్వామి ఆధ్వర్యంలో స్థానిక సంజీవనగర్ హనుమాన్ ఆలయం నుండి మహిళల కోలాటాలు, భజనలు, కేరళ వాయిద్యాలు, అయ్యప్ప మాలా ధారుల నృత్యాలు, శరణు ఘోషల నడుమ శ్రీ నవరత్న హనుమాన్ సహిత అయ్యప్ప ఆలయం వరకు శ్రీ అయ్యప్ప దేవుని ఆభరణాల శోభాయాత్రను నిర్వహించారు. అనంతరం నవరత్న ఆలయంలో భక్తుల కొంగు బంగారమై కొలువు తీరిన హరిహర నందనుడు శ్రీ అయ్యప్ప దేవుని మూల మూర్తికి బంగారు ఆభరణాలను అలంకరించి పర్వదిన పూజలను శాస్త్రోక్తంగా జరిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల దారులు పెద్ద సంఖ్యలో భక్తులు, బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ తదితరులు పాల్గొన్నారు.

కేతకిలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-ఝరాసంగం



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డిసోమవారం కుటుంబ సమేతంగా సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. గర్భ గుడిలోని పార్వతి సమేత సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.ఆలయ సిబ్బంది అర్చకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మా నించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట కాంగ్రె స్ పార్టీ మండలాధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్, ఎంవీ టీసీల ఫోరం మండలాధ్యక్షులు శంకర్ పాటిల్, నాయకులు సంగన్న ముదిరాజ్, అష్రాఫ్ అలీ, ల్యాఖత్ అలీ, దత్తుపాల్గొన్నారు.

పతంగులు ఎగరవేసిన చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పతంగులను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, సిరిసంపదలతో పండుగను అద్భుతంగా జరుపుకోవాలన్నారు. పాడి పంటలతో రైతులు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. తనను ఆశీర్వదించి గెలిపించిన ప్రజలకు అన్నికాలుగా తోడుగా ఉంటూ, అందుబాటులో ఉంటానన్నారు. అభివృద్ధి, సంక్షేమ పాలనను ప్రజలకు అందజేస్తానన్నారు. పజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, రాజేందర్, నక్క నాగరాజుగౌడ్, నర్సింలు, అజీమ్ శ్రావణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాడీ సంభంధిత రుగ్మతలపై అవగాహనా పెరగాలి

- **ఎన్పీఆర్డీ క్యాలెండర్ ఆవిష్కరణలో హెూప్ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ కృష్ణమూర్తి**

నవతెలంగాణ-సంగారెడ్డి



నాడీ సంబంధిత రుగ్మతలను అరకట్టేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని.. నాడీ సంబంధిత రుగ్మతలపై ప్రజల్లో అవగాహనా పెరగాల్సిన అవసరం ఉందని హెూప్ న్యూరో హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ కృష్ణమూర్తి అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పీఆర్డీ) 2024 క్యాలెండర్‌ను హెూప్ న్యూరో హాస్పిటల్ కార్డియాలాజిస్ట్ డాక్టర్ అనిల్ కుమార్, ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి యం. అడివయ్యతో కలిసి మంగళవారం హెూప్ న్యూరో హాస్పిట ల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణమూర్తి మాటాడుతూ.. నాడీ సంబంధిత రుగ్మతలన్నీ నాడీ వ్యవస్థ యొక్క వ్యాధులన్నారు. మల్టీపుల్ స్క్లెరోసిస్, పార్కిన్సన్స్ వంటి వైకల్యాలు నాడీ సంభంధిత రుగ్మాతల వలన వస్తున్నాయన్నారు. ప్రపంచ వ్యాపితంగా 100 మిలియన్స్ మంది నరాల సంబంధిత రుగ్మాతలతో బాధపడుతున్నారని, ప్రతి యేటా స్ట్రోక్ వలన 6 మిలియన్స్ మంది ప్రజలు చనిపో తున్నారన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచం వ్యాప్తంగా 47.7మంది చిత్త వైకల్యం బారిన పడుతున్నారన్నారు. దేశంలో న్యూరాలాజికల్ డిజర్డర్ ప్రధానమైన వ్యాధుల్లో ఒక్కటీగా ఉందన్నారు. జాతీయ ఆరోగ్య సంరక్షణలో పురోగతి ఉన్నప్పటికీ సామాజిక, ఆర్థిక పరిస్థితి, వయస్సు, లింగం ఆధారంగా అసమానతలు కొనసాగుతు న్నాయని వాటిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశంలో జరిగిన అనేక అధ్యయనాలు స్ట్రోక్, మూర్ఛ, తలనొప్పి, పార్కిన్సన్ వ్యాధి తీవ్రంగా ఉన్న దేశాల్లో భారత దేశం ఒక్కటన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయు ష్మాన్ భరత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన వంటి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మూర్ఛ, స్ట్రోక్ వంటి వ్యాధులు మన దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయన్నారు. పోషక ఆహారం లోపం వలన అనేక రకాల వ్యాధులు, వైకల్యాలు సంభవిస్తు న్నాయన్నారు. పార్కిన్సన్, సేరిబ్రల్ పాల్సి, నాడీ సంభంధిత రుగ్మతలు, మల్టీపుల్ స్క్లెరోసిస్ వంటి వ్యాధులను 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం అంగవైకల్యంగా గుర్తించడం జరిగిందన్నారు. వికలాంగుల సమ స్యల పరిష్కారం కోసం ఎన్పీఆర్డీ నిరంతరం పోరాడు తుందన్నారు. అంగవైకల్యం కలిగిన వారికి.. వారికున్న హక్కులు తెలిసే విధంగా అవగాహనా కల్పించాలన్నారు. వికలాంగులను అన్ని రంఘాల్లో ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందన్నారు. వికలాంగులకు అన్నిరకాల సహకారాలు అందిస్తామన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



నవతెలంగాణ-జోగిపేట

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు టి. ప్రవీణ్ కుమార్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని కన్సానిపల్లి గ్రామంలో వాలీబాల్, క్రికెట్ పోటీలను ప్రవీణ్ కుమార్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువత సమయాన్ని వృథా చేసుకోకుండా చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి సారించాలన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా సహకారంతో అందోల్ నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి నిధులు వచ్చేలా కృషి చేస్తానన్నారు. క్రీడాకారుల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కాగా క్రికెట్ పోటీల్లో దత్తు టీం, ఎస్. శ్రీకాంత్ జట్ల మధ్య పోరు హెూరాహెూరీగా సాగగా.. చివరికీ దత్తు జట్టు విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచింది. వాలీబాల్ పోటీలో జోగాల శివకుమార్, జోగాల ప్రవీణ్ కుమార్ జట్ల మధ్య ఫైనల్ పోరు జరగ్గా.. శివకుమార్ జట్టు గెలుపొంది మొదటి స్థానంలో నిలువగా, ప్రవీణ్ కుమార్ జట్టు రెండు స్థానంలో నిలిచింది. గెలుపొందిన క్రీడాకారులకు ప్రవీణ్ కుమార్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జె. గోవర్ధన్, ఎం. మహేష్ కుమార్, తలారి బాలకృష్ణ, వని మోహన్, ప్రభు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురాల్లో ముగ్గుల పోటీలు







నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని వసంత విహార్, ఎన్జీవోస్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రామిక విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక విజ్ఞాన కేంద్రం నాయకురాలు డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. రైతులందరికీ విశిష్టమైన పండుగ సంక్రాంతి అని అన్నారు. రైతులు పండించిన పంటలు చేతికొచ్చే సమయమని.. కాబట్టి ఈ పండుగను హరిదాసు కీర్తనలు, బసవన్నల ఆటలు, జంగమ వారి విన్యాసాలతో, మహిళలు పిల్లలు ముగ్గులు వేయడంతో ఎంతో ఆనందంగా జరుపుకుంటారన్నారు. ఈ పండుగ సందర్భంగా అందరూ ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడాలని.. మనతోపాటు జీవించే జీవులకు నష్టం కలిగించకుండా చూడాలని పిలుపునిచ్చినారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు మరియు పాల్గొన్న వారిలో నుంచి బెస్ట్ 5గా ఎంపికైన వారికి మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్ట్ బి. రాంచందర్ ,సభ్యులు అశోక్ సిరిసి, రామచంద్రయ్య రిటైర్డ్ టీచర్, శ్రీనివాస్, మహిపాల్, లక్ష్మీ సుమలత, కిషోర్ టీచర్లు,లెక్చరర్ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో పోటీతత్వం పెంచేందుకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర నాయకులు ఏం.జైపాల్‌రెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవన్, మారకండేశ్వర్ మందిర్లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాతి సంబురాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ ధన్యవాదలు తెలిపారు. అనంతరం మహిళలందరికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఏడ్జి స్కూల్స్ డైరెక్టర్ స్వాతి జైపాల్ రెడ్డి ,మల్చల్మా సొసైటీ చైర్మెన్ న్యాయవాది బుచ్చిరెడ్డి, బీజేపీ కిసాన్ మో ర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధీర్ బండారి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర నాయకులు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో ఘనంగా నిర్వహించారు. బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో జహీరాబాద్ టౌన్‌లోని గడ్డం గల్లి, లక్కీ గల్లి, పాండూ రంగ వీధి, మాణిక్ ప్రభు వీధి, ఎస్



బీ హెచ్ కాలనీ, మహీంద్ర కాలనీ మరియు బాగారెడ్డిపల్లి ఇలా ఏడు వార్డుల్లో తిరిగి.. చక్కగా వేసిన ముగ్గులకి కూపన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూలే అవార్డ్ గ్రహీత బిజెపి మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్, అనిత స్వామి, అనిత పాటిల్, శోభారాణి పాల్గొన్నారు.

హత్నూర : మండల కేంద్రమైన హత్నూరలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి పొట్లచెరువు నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో మహిళలు, యువతులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ముగ్గులు వేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి అలాగే పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు మారుతీ రా వు, వెంకటేశం గౌడ్, బాలకృష్ణ గౌడ్, మధుసూదన్‌గౌడ్, కృష్ణ, ప్రవీణ్ గౌడ్, ప్రశాంత్, ప్రభాకర్, మల్లికార్జున్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



ఖిజర్ యఫై గోల్డ్ కప్ పోటీల మైదానంలో ముగ్గులు

లౌకికత్వాన్ని చాటిన టోర్నమెంట్ నిర్వాహకులు

నవతెలంగాణ-జహీరాబాద్

ఖిజర్ యఫై గోల్డ్ కప్ పోటీలు జరుగుతున్న పట్టణ పరిధిలోని బాగారెడ్డి క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చేపట్టిన ముగ్గులు వేయించడం అందరినీ ఆకర్షించింది. అన్ని మతాలను గౌరవించాలనే ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకలు చేపట్టిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచింది. కాగా గోల్డ్ కప్ ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర ప్రముఖులు మైదానంలో వేసిన ముగ్గులను చూసి నిర్వాహకులు ఖిజర్ యఫైను అభినందించారు.

ట్రాక్టర్ బైక్ ఢీకొని యువకుడు మృతి



నవతెలంగాణ-హవేలిఘనపూర్

మండల పరిధి ఔరంగాబాద్ శివారులో సోమవారం ట్రాక్టర్ బైక్‌ను కొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. హవేలి ఘనపూర్ ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి వడ్ల మహేష్(23) సోమవారం మెదక్-రామాయంపేట్ ప్రధాన రహదారి గుండా మెదక్ నుంచి లక్ష్మాపూర్ వైపు బైక్ పై వెళ్తుండగా అటువైపే వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ వెనుక భాగానికి ద్విచక్ర వాహనం ఢీకొనింది. మహేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించి శవ పరీక్ష నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుని సోదరి రేవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపారు.

21న శ్రీరామ శోభాయాత్ర

నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీరామచంద్రుడి గుడి నిర్మాణం శుభ సందర్భంగా సిద్దిపేటలో 21న మధ్యాహ్నం రెండు గంటల నుండి శ్రీ సీతారాముల శోభాయాత్ర సన్నాయిమేళాలతో, కోలాట బృందంతో, మహిళా మణుల మంగళహారతులతో అంగరంగ వైభవంగ జరుగుతుందని, శోభాయాత్రలో ప్రజలు పాల్గొంచుకోవాలని ధర్మ కార్య ఉత్సవ సమితి కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఈ శోభయాత్ర వెంకటేశ్వర స్వామి (మోహినిపుర) దేవాలయం నుండి ప్రారంభమై విక్టరీ చౌరస్తా, పాత బస్టాండు, సుభాష్ రోడ్, మార్కెట్ ఏక్స్ రోడు నుండి లాల్ కమాన్ గుండా వైశ్య భవన్ చేరుకుంటుందనీ తెలిపారు. బ్రహ్మశ్రీ ఉమాపతి రామేశ్వర శర్మ చే ప్రవచనం వుంటుందనీ, అయోధ్య కర సేవకుల కు సన్మానం, సహకరించిన దాతలకు సన్మానం ఉంటుందని తెలిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ వుంటుందనీ తెలిపారు.

మృతిడి దహన ఖర్చులకు సాయం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో యామ వెంకన్న(76) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గద్దల రమేష్ మృతుని కుటుం బాన్ని పరామర్శించి దహన ఖర్చుల కోసం రూ.5 వేలు అందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరు మరణించిన తప్పని సరిగా రూ.5 వేలు అందిస్తున్నా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి గ్రామ వార్డు సభ్యులు ఇల్లందుల లావణ్య రమేష్, చుంచు రజిత రాజకుమార్, దుర్గయ్య, గంగాదరి రాజయ్య బోరింగ్, యామ మల్లయ్య, గడ్డమీద తిరుపతి, గద్దల శ్రీనివాస్, చుంచు కొమురయ్య, శంకర్, చుంచు రజనీకాంత్, చుంచు పరశరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-నర్సాపూర్

మండల వ్యాప్తంగా భోగి సంక్రాంతి కనుమ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని మహిళలు తమ తమ ఇళ్ళ ముందు ఉదయకాలం అందంగా రంగులతో ముగ్గులను వేశారు. పిండి వంటలు చేసుకొని ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

మంత్రిని కలిసిన రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు



నవతెలంగాణ-నర్సాపూర్

హైదరాబాద్‌లోని తెలంగాణ సెక్రటేరియట్‌లో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంగళవారం తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావుతో పాటు తెలంగాణ రైతు రక్షణ సమితి ఆయా జిల్లాల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు మాట్లాడుతూ రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై వ్యవసాయ మంత్రికి వివరించా మని అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. అనంత రం తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యం లో ముద్రించిన 2024 నూతన క్యాలెండర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమం లో ఆయా జిల్లాల అధ్యక్షులు పత్రాల యాద గౌడ్, మైసయ్య యాదవ్, రాఘవేందర్ రెడ్డి, రామలింగారెడ్డి, కోశాధికారి శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్‌ని కలిసిన మంత్రి పొన్నం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ లో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం మంగళవారం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి వినతిపత్రం అందజేశారు. తిరుపతిలో తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌ను టిటిడి చైర్మన్ సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రజల అభీష్టం మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో వెంకటేశ్వర స్వామి ఆలయంను నిర్మించాలని టిటిడినీ కోరినట్లు తెలిపారు. ఆలయానికి సరిపడా స్థలాన్ని కూడా సమకూరుస్తామని మంత్రి పొన్నం టిటిడి చైర్మన్ కు చెప్పారు. వెంకటేశ్వర స్వామి వారి కృపా, కటాక్షాలు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు, యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉండాలని రాష్ట్ర మంత్రిగా స్వామి వారిని కోరుకున్నట్లు మంత్రి పొన్నం చెప్పారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట

కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతూ జీవనం కొనసాగిస్తున్న కల్వకుంట గ్రామానికి చెందిన రావి పల్లి బాల్రెడ్డి (78) మంగళవారం మృతి చెందారు. ఆయనకు భార్య మాత్రమే ఉన్నది. కొడుకులు బిడ్డలు నా అనే వారు ఎవరు లేక ఆరోగ్యం బాగాలేక దావఖానాలకు చూపించుకో లేక, ఆర్థికంగా లేక ఎలాంటి ఆస్తిపాస్తులు లేకుండా మృత్యువుతో పోరాడుతూ మంగళవారం తుది శ్వాస విడిచారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకొని చలించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని నాయకుల చేత పంపించారని గ్రామస్తులు తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో రావిపల్లి మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మసూద్, రంగ రమేష్, మోహన్ రెడ్డి, కలొచ్చుగారి సుధాకర్ రెడ్డి, తమన్నా గారి మధుసూదన్ రెడ్డి, కోమండ్ల నరసింహారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు మారుతి, జిల్లా కార్యదర్శి మహేందర్, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, ఎన్ఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పంజా బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ శ్యామల లక్ష్మణ్ గౌడ్



నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని రెండు రోజులుగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన టీంలకు గ్రామ సర్పంచ్ శ్యామల లక్ష్మణ్ గౌడ్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్ గౌడ్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు ముల్కలపల్లి శేఖర్ (38) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, లింగని కుమార్, సుధాకర్, శ్రీనివాస్, తదితరులున్నారు.

హనుమాన్ సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో హనుమాన్ సేవా సమితి నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా సందిగారి వెంకటస్వామి గౌడ్‌ను, ఉపాధ్యక్షులుగా కుంటోళ్ల రాజశేఖర్, గజవెల్లి నవీన్ కుమార్‌ను, ప్రధాన కార్యదర్శిగా గజవెల్లి ప్రశాంత్‌ను, సంయుక్త కార్యదర్శిగా అరుణ్ యాదవ్‌ను, కోశాధికారిగా తాళ్ల పాప గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యత ఉంచి తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దలకు, యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయమని, ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు. ఈనెల 22వ తేదీన అయోధ్య శ్రీరామ జన్మభూమి లో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శేరిపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్లల్లో దీపావళి రోజు జరుపుకునే విధంగా 22వ తేదీన కూడా శ్రీరాముల వారి పండుగను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్ల కృష్ణ గౌడ్, చంద్రం గౌడ్, గజవెల్లి లక్ష్మీ నర్సింలు, గొండ స్వామి యాదవ్, సాకలి శ్రీనివాస్, నేరెళ్ల రాజేశ్వర్, మంగలి వెంకటేశం, ఇండ్ల వెంకటేశం, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

కారు ప్రమాదంలో ఒకరి మృతి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల శివారులో జరిగిన కారు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్సై తాండ్ర వివేక్ తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లాకు చెందిన టువంటి శిక రేవతి భర్త గర్నెపూడి అభేదాజ్నాగో తన తల్లి గుజ్జర్ల పూడి కమలమ్మ కరీంనగర్ వెళ్తున్నారు. ఈ క్రమంలోనే అక్కన్నపేట శివారులో అతివేగం వల్ల కారు అదుపుతప్పి కల్వర్టులో పడింది. ఈ ప్రమాదంలో కమలమ్మ(84) అక్కడికక్కడే మృతి చెందింది. మిగతా ఇద్దరు గాయాలతో బయటపడగా స్థానికులు వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రేణుక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని అన్నారు.

జాతీయ స్థాయి క్రికెట్ పోటీలో ప్రతిభ చాటిన గజ్వేల్ విద్యార్థి



నవతెలంగాణ-గజ్వేల్

జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో గజ్వేల్ వాసి 67వ జాతీయస్థాయి పాఠశాలలో క్రికెట్ పోటీలకు బాకీ హిశాంత్ ప్రేమ్ చరణ్ ఎంపికైనట్లు సిద్దిపేట జిల్లా కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి అండర్ 17 కోచ్ తెలిపారు. గజ్వేల్ కి చెందిన బాకీ ఈశాంత్ ప్రేమ్చరణ్ గత డిసెంబర్ లో జరిగిన గద్వాల్ లో జరిగిన టోర్నీలో ఐదు మ్యాచ్లలో పది వికెట్లు తీశాడు రెండు అర్థ సెంచరీలు చేశారు. అందుకుగాను రాష్ట్ర స్థాయిలో ఈనెల 16 నుండి 23 వరకు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో జరుగుతున్న అండర్ 17 టోన్ లో పాల్గొన్నారు. ఈ విషయం తెలుసుకున్న క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిచంద్ర ప్రసాద్ అభినందించారు. ఇతర క్రీడా అధ్యక్షులు కూడా గజ్వేల్ ప్రజలు అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు నంగునూరులో సమావేశమయ్యారు. వారికి చదువు చెప్పిన గురువుల సమక్షంలో యోగ క్షేమాలు తెలుసుకొ న్నారు. ఆత్మీయంగా పలకరిం చుకొన్నారు. అప్పటి ఉపాధ్యాయులు, ప్రస్తుత మండల విద్యాధికారి తగిరెడ్డి దేశీరెడ్డి, మెదక్ ఆర్డిఓ అంబదాస్ రాజేశ్వర్,పీజీ హెచ్ంలు తొంట కనకయ్య, పబ్బతి శ్రీనాకర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు దాసరి పెంటయ్య, బొజ్జ చంద్రకాంత్, రాధ కృష్ణ,అనరాజు నాగరాజు, రాగుల కనకయ్య, రాజ్ కుమార్,మోహన్ బాబు, స్వాతి, సుమలత, రమ్య, రమా దేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-సిద్దిపేట

సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు ఉదయం తమ ఇంటి ముందు రంగురంగుల రంగవల్లికలు వేశారు. ఆవు పేడతో గొబ్బెమ్మలను పెట్టి, నవధాన్యాలు పోశారు. అదేంట పిండి వంటలు గుమగుమలాడాయి. చిన్నారులు ఉన్న ఇండ్లలో రేగుపండ్లతో భోగి పండ్లను పోశారు. మహిళలు నోముల పూజలు నిర్వహించారు. చిన్నల నుండి మొలుకొని పెద్దల వరకు గాలిపటాలను ఎగరవేసి, ఆనందోత్సవాలతో గడిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా అంతా ప్రజలు పండుగను ఘనంగా నిర్వహించారు.

డివైడర్ పైకెక్కి బస్సును ఢీకొట్టిన లారీ



నవతెలంగాణ-బెజ్జంకి

మద్యం మత్తులో డ్రైవర్ లారీ నడపడంతో డివైడర్ పైకెక్కి అవతలి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన సంఘటన మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులో రాజీవ్ రహదారిపై మంగళవారం జరిగింది. హైదరాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ డివైడర్ పైకెక్కి అవతలి వైపు కరీంనగర్ నుండి బెజ్జంకి వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుక వైపు ఢీకొట్టి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తో పాటు బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి 108 అంబులెన్స్‌లో తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ పంచాయతీకి సీఎం చిత్రపటం అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శికి కాంగ్రెస్ నాయకులు అప్పాలా శ్రీకాంత్, సింగం వెంకటేష్ అప్పాల రమేష్ మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో సింగం కనకయ్య, అహమద్, బాలరాజ్, శ్రీధర్, మహేష్ పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్

అప్పుల బాధతో తీవ్ర మనస్థాపానికి గురై ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామానికి చెందిన బర్కం హరి కిషన్ (27) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. గత కొద్ది రోజుల క్రితం అప్పు చేసి సొంత గ్రామంలో ఇల్లు నిర్మించుకున్నారు. ఇల్లు నిర్మాణం కోసం చేసిన అప్పు తీర్చే మార్గం కనబడకపోవడంతో తరచూ కుటుంబ సభ్యులతో అప్పు ఎలా తీర్చాలని మనోవేదనకు గురవుతూ బాధపడు తుండేవాడు. మనస్థాపంతో ఆదివారం సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు హరికృష్ణ ఆచూకీ కోసం గ్రామంలో వెతికారు. గ్రామస్తుల సహకారంతో చివరకు గ్రామంలోని వారి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. వెంటనే బేగంపేట పోలీసు లకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకు న్న పోలీసులు హరికృష్ణ మృతి చెందినట్లు గుర్తించారు. మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు హరి కిషన్ కు భార్య స్వప్న, ఇద్దరు కుమారులు ఉన్నారు. అప్పులు తీర్చలేక మనస్థాపనతో జీవితంపై విరక్తి చెంది మా భర్త హరికిషన్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ తెలిపారు.

ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వస్తే చర్యలు

- ఎస్‌పి బి.బాలస్వామి



నవతెలంగాణ-మెదక్

ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్ల పైకి వస్తే చర్యలు: తప్పవని మెదక్ జిల్లా ఎస్పి బి.బాలస్వామి ఐపిఎస్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ట్రాక్టర్‌లను కేజ్ వీల్స్‌తో బీటీ రోడ్లు, రోడ్లపై నడపడం వల్ల రోడ్లు డ్యామేజి అవుతాయాని అలా ట్రాక్టర్‌లను కేజ్ వీల్స్‌తో బీటీ రోడ్లు, రోడ్లపై నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్‌ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయన్నారు. ట్రాక్టర్ యజ మానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్ళేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజ్ వీల్స్‌తో రోడ్లపై నడపవద్దన్నారు. అలా నడపడం వల్ల రోడ్లు డ్యామేజి అయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గమనించాలని ఆయన తెలిపారు.

రేపు గజ్వేల్‌లో బీఆర్ఎస్ కృతజ్ఞత సభ



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ ఎమ్మెల్యేగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు భారీ మెజార్టీతో హ్యాట్రిక్ సాధించారు. ఈ సందర్భంగా గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరితో కలిసి కృతజ్ఞత సభ ఈ నెల 18న గజ్వేల్ లోని శోభ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి తెలిపారు.ఈ కృతజ్ఞత సభకు అందరి అభిమాన నాయకులు తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు ముఖ్య అథితులుగా హాజరవుతారని తెలిపారు.మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,ప్రజా ప్రతినిధులు ఎంపీపీ, జెడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు హాజరై కృతజ్ఞత సభలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

రేపు బీఆర్ఎస్ కృతజ్ఞత సభ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ శాసనసభ్యులుగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు భారీ మెజార్టీతో హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా ఈ నెల 18న గజ్వేల్‌లో కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు నవాజ్ మీరా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం నుండి గెలిచిన సందర్భం పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల అందరితో కలిసి కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10 గంటలకు గజ్వేల్ మండలం కోమడిబండ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న శోభా గార్డెన్లో నిర్వహిస్తున్నట్లు అని చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మండల పరిషత్, జిల్లా పరిషత్, సర్పంచులు ఎంపీటీసీలు విధిగా హాజరవుతారని ఆయన తెలిపారు. పార్టీ అన్ని విభాగాల కార్యకర్తలు నాయకులు హాజరవుతారన్నారు

గురుకులంపై నిర్లక్ష్యం

- అవస్థలు పడుతున్న విద్యార్థులు
- నూతన భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి







నవతెలంగాణ-గజ్వేల్

ఆదర్శ గురుకుల కళాశాలలో విద్యార్థులు అవస్థలు పడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. 1987, 1988లో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే బెజ్జం సంజీవరావు గజ్వేల్ నియోజకవర్గానికి పాలిటెక్నిక్ కళాశాల కావాలని అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వద్ద ప్రస్తావించగా వెంటనే మంజూరు చేశారు. ఇందులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా విద్యార్థులు ఈ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. అనేక సమస్యల మధ్య పాలిటెక్నిక్ కళాశాల కొట్టుమిట్టాడుతుంది. గతంలో దౌల్తాబాద్ సైతం గురుకుల పాఠశాలను అప్పట్లోనే మంజూరు కావడం జరిగింది. ఇదే సమయంలో వర్గల్ మండల కేంద్ర సమీపంలో నవోదయ పాఠశాల కూడా మంజూరు చేసి నిర్మించి ప్రస్తుతం అనేక ఫలితాలను ఇచ్చి అనేక విద్యావంతులుకు వేదికగా మారింది. ప్రస్తుతం గజ్వేల్ పట్టణం సంగాపూర్ సమీపంలో 1987, 1988 మధ్య నిర్మాణం తలపెట్టిన పాలిటెక్నిక్ కళాశాల ప్రస్తుతం కూలిపోయే దశకు వచ్చింది. ఈ విషయంలో ఇటీవల అధికారం కోల్పోయిన భారత రాష్ట్ర సమితి ప్రభుత్వానికి స్థానికులు అనేకసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శిథిలావస్థకు చేరుకున్న గజ్వేల్లోని ప్రభుత్వ ఆదర్శ పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహాన్ని పునర్నిర్మించాలనే ప్రతిపా దనలు అనుమతికి నోచుకోలేదు. ఇందుకు రూ.6 కోట్లు కేటాయించాలని సంబంధిత శాఖ అధికారులు గత ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపినా స్పందన రాలేదు. కొత్త భవనం ఎప్పుడు నిర్మిస్తా రోనని ఆశగా ఎదురుచూస్తూ పేద విద్యా ర్థులు శిథిల వసతి గృహంలోనే బిక్కుబి క్కుమంటూ ఆశ్రయం పొందుతున్నారు. గ్రామీణ పేద విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యను అందించేం దుకు 1988లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం, ఎమ్మెల్యే సంజీవరావు కృషితో ఆదర్శ పాలిటె క్నిక్(ఎస్సీ బాలుర) గురుకుల కళాశాలను ఏర్పాటు చేశారు. 1990లో కళాశాల ప్రాంగణం పక్కనే 72 గదులతో వసతి గృహాన్ని నిర్మించారు. రాష్ట్రంలో ఎస్సీ బాలుర పాలిటెక్నిక్ కళా శాల ఇదొక్కటే కావటంతో దీనికి డిమాండు అధికంగా ఉంటుంది. ప్రస్తుతం 300 మంది విద్యార్థులు ఆశ్రయం పొందుతున్నారు. వసతి గృహంలో చాలా గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి గోడలన్నీ పగుళ్ల వచ్చాయి. చాలా చోట్ల పైకప్పు అప్పటి సిమెంట్ మట్టి రాలుతుంది. కిటికీలు విరిగిపోయాయి. గదుల్లో నీరు కారుతుంది అని దీంతో తెల్లవారు మేల్కొని ఉండవలసిన పరిస్థితి ఉన్నది. వర్షం వస్తే నిద్రపోవటం లేదు. దీంతో 11 గదులు పూర్తిగా మూసివేశారు. ప్రహరీ గోడ లేకపోవడంతో చుట్టు పిచ్చి మొక్కలు పెరిగాయి పాములు పోతున్నాయి. వసతి గృహం శిథిలావస్థకు చేరుకున్న విష యాన్ని గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్న విమర్శలున్నాయి. పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోనే గత ప్రభుత్వం 2018లో సుమారు రూ.70 కోట్ల వ్యయంతో పాఠశాల నుంచి పీజీ కళాశాలల స్థాయి భవనాలు నిర్మిం చింది. బహుళ అంతస్తుల్లో వసతి గృహాలు ఏర్పాటు చేసింది. కానీ పక్కనే పాడు బడినట్లు మారిన పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహాన్ని మాత్రం పట్టించుకోలేదని స్థానికులు చెబుతు న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంద ర్భంలో ఇప్పుడైనా ఈ వసతి గృహాన్ని పునర్ని ర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

మండల కేంద్రంలో క్రీడా పోటీలు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో 4వ వార్డ్ సభ్యులు సడల కర్ణాకర్ తన సొంత ఖర్చులతో యువకులకు సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించారు. సోమవారం నాడు విజేతలకు బహుమతులు అందజేశారు. కబడ్డీ, మరియు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కబడ్డీ మొదటి బహుమతి శివాజీ యూత్ టీమ్ గెలవగా రెండవ బహుమతి శ్రీకాంత్ (ఉగ్రీ) టీమ్ గెలుపొందింది. వాలీబాల్ మొదటి బహుమతి నాగరాజు టీమ్ గెలవగా రెండవ బహుమతి చిన్న టీమ్ గెలుచుకుంది. గాలిపటం పోటీలలో మొదటి బహుమతి, శంభు చింటూ, రెండో బహుమతి గుర్రాల వంశీ గెలుచుకున్నారు. ముదిరాజ్ మండల సంఘం అధ్యక్షుడు రాగుల రాజన్న ,అలాగే వార్డు వార్డ్ సభ్యులు బుద్ధ సత్యం, దాచారం బాలనర్సయ్య, మాచ్చ గణేష్, పతిమా అలీమ్ , అతిథులు పాల్గొని బహుమతులు అందించారు. టోర్నమెంట్ నిర్వహించినందుకు సడల కర్ణాకర్‌కు యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

సీఐటీయూ జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్



నవతెలంగాణ-దౌల్తాబాద్

బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్ అన్నారు. సీఐటీయూ మండల సమావేశంలో అయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని అనేక పోరాటాలు చేసినా నేటికీ పరిష్కరించడం లేదన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలతో చట్టాలు మార్చుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను గుండుగుత్తగా కార్పొరేట్ ధనవంతులకు అప్పగిస్తూ కోట్లాది రూపాయలు మాఫీ చేస్తూ దేశ సంపదనను లూటీ చేస్తున్నారని విమర్శించారు. కార్మికవర్గ ఐక్యతను విచ్చినం చేసే విధంగా కుల, మత వైశాల్యాలు సృష్టిస్తూ బీజేపీ పరిపాలన చేస్తోందని మండిపడ్డారు. కార్మికులు, కర్షకులు సంయుక్తంగా అఖిలభారత స్థాయిలో మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలలో కార్మికులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎస్.లక్ష్మి,నాయకులు మహమ్మద్ సాజీద్, భాల్ రాజు, రాములు, నాగరాజు, మల్లేశం, దాదాకాన్, రవి, స్వామి, నర్సింలు, సత్యాగౌడ్ పాల్గొన్నారు.

క్రీడలు నిర్వహణ భేష్

- రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్ యాదవ్



నవతెలంగాణ-గజ్వేల్

క్రీడలు నిర్వహించడం ఆశామాసి విషయం కాదని, అవీ రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడం గొప్ప విషయమని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్ యాదవ్ అన్నారు. ఈ నెల 11న ప్రారంభమై నాలుగు రోజులపాటు రాష్ట్రస్థాయి 49వ కబడ్డీ పోటీలు గజ్వేల్ లో నిర్వహించారు. ముగింపు రోజు రాత్రి జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడలకు గజ్వేల్ వేదిక కావడం ఇక్కడ ప్రజల అదృష్టం అన్నారు. విశాలమైన గ్రౌండ్ ఇక్కడ దొరకడం 630 మంది క్రీడాకారులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం అంత సులభం కాదన్నారు. నిర్వాకులు ఎలాంటి లోటు పాటు రాకుండా క్రీడాకారులకు కాకుండా వారి వెంట వచ్చిన వాలంటీర్లకు సుమారు 1000 మందికి అన్ని ఏర్పాటు చేశారని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జగదీష్ యాదవ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ముందుకు వచ్చి రాష్ట్రస్థాయి క్రీడలను నిర్వహించి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయ క్రీడలు నిర్వహించేందుకు కూడా గజ్వేల్ అనుకూలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. క్రీడలు నిర్వహించిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి శివకుమార్ తో పాటు వారి టీం కష్టించి పనిచేయడం వల్లే ఎలాంటి లోటుపాట్లు రాలేదని ఆయన పేర్కొన్నారు. అనేక అనుభవం వచ్చిందని భవిష్యత్తులో జాతీయ క్రీడలు కూడా నిర్వహించేందుకు ఈ ఇద్దరు యువకులు పర్వాలేదు అన్నారు. అనంతరం తెలంగాణ ఫారెస్ట్ మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడలు గజ్వేల్ లో నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. నేతి సంతోష్ మంచి నిర్ణయం తీసుకొని ఈ క్రీడలను విజయవంతం చేశారని ఆయన పేర్కొన్నారు. రానున్న కాలంలో మరిన్ని క్రీడలను నిర్వహించేందుకు తన వంతు సహకారం కూడా అందిస్తానని ఆయన చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు గజ్వేల్ నియోజకవర్గం లో ఉన్న క్రీడాకారులకు పెద్దపీట వేశారని ఇక్కడ 25 ఎకరాల క్రీడా విలేజిని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పెట్టమన్నారు. తిరిగి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వస్తే తాము అమలు చేసేవారని ఆయన అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం దీని అమలు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఎంతోమంది క్రీడాకారులకు ఉపయోగపడుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కేంద్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. గతంలో సైతం రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలు కూడా నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు. అదే స్థాయిలో 33 జిల్లాలకు చెందిన క్రీడాకారులు 650 మంది కి గజ్వేల్ వేదిక కావడం మేము అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మా ఆదిత్యాన్ని పొందిన క్రీడాకారులకు ఎలాంటి లోటుపాలు రాకుండా సంతోష్ టీం పని చేసిందని ఆయన అన్నారు. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ క్రీడలను ఏర్పాటు చేస్తే తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. మీడియా అన్ని నాలుగు రోజులపాటు నిర్వహించిన క్రీడలను పతాక శీర్షికలో చూపించడం ఆనందంగా ఉందన్నారు. సిద్దిపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నేతి సంతోష్, ప్రధాన కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడలను గజ్వేల్ లో నిర్వహించడం ఇక్కడున్న స్నేహితులు రాజకీయ పెద్దలు తమకు ఎంతో సహకరించినట్లు వారు తెలిపారు. అందరి బాధ్యత నే క్రీడలు విజయవంతంగా ముగిసినట్లు ఆయన చెప్పారు. బాల బాలికలు క్రీడల్లో తమ ప్రతిభను ఒకరి కంటే ఒకరు చూపించారన్నారు. గెలుపు ఓటమి సహజమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ క్రీడాకారులు రాజు, తెలంగాణ రాష్ట్ర మహిళా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి కబడ్డీ స్పోకెన్ మెన్ చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు పంపిణీ చేశారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు









నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు మండలంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. మొదటిరోజు భోగి మంటలు, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగ ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటిముందు ఆడపడుచులు ముగ్గులు పరిచి ముఖద్వారానికి శోభితం తీసుకొచ్చారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మల్లన్న సాగర్, గజ్వేల్ మండలంలో వివిధ గ్రామాల్లో సంబరాలు ముఖ్యంగా పతంగులు దృశ్యాలు కనువిందు చేశాయి. చిన్నారులకు ప్రత్యేకంగా అలంకరణ చేసి దీవెనలు ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటిలో ఈ సన్నివేశం ఇంటిల్లిపాదిని ఆకట్టుకుంది. కుటుంబ సమేతంగా నూతన దుస్తులు ధరించి అలంకరణగా మారారు. పలు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఇంటిలో పెద్దలను జ్ఞాపకం చేసుకున్నారు. పెడముద్రలతో ఇంటి గుమ్మం ముందు పెట్టి నవధాన్యాలను వాటిపై ఉంచారు. మూడు రోజులపాటు ప్రతి పల్లె ముగ్గుల తోటగా కనిపించింది. గ్రామాల సాంప్రదాయం ఉట్టిపడిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈసారి చాలా గ్రామాల్లో సంక్రాంతి ముందు వచ్చే హరిదాసులు ఎక్కడైనా ఎక్కువగా కనిపించలేదు. వారి లోటు కొట్టించినట్లు కనిపించింది. సంక్రాంతి ముందు హరిదాసులు, గంగిరెద్దుల తీసుకొని ప్రతి ఇంటి ముందుకు వచ్చేవారు. ఈ సంవత్సరం ఆ రెండు దృశ్యాలు చాలా ప్రాంతాల్లో కనిపించలేకపోయాయి. ఇది ప్రధాన చర్చంషంగా మారింది. పిల్లలు పెద్దలు తేడాలు లేకుండా నూతన వస్త్రాలను కనిపించాయి. యువత పతంగులతో ఉర్రూతలు ఊగారు. బంగ్లా భవనాలు, గ్రౌండ్లో ఎక్కడా ఖాళీ లేకుండా యువత నిండిపోయి పతంగులతో పోటుపడ్డారు. తొలి రోజు భోగి మంటలను ఉదయం 6 గంటలకు చాలా గ్రామాల్లో పూర్తి చేశారు. ముగ్గుల పరిచి ప్రతి ఇంటి ముందు భోగి మంటలు సాంప్రదాయ ప్రకారం చేశారు. రెండవ రోజు ముగ్గులు పరిచి పిండి వంటలతో పెద్దల జ్ఞాపకం చేసుకున్నారు. కొత్త అల్లుళ్ల అంతంతగానే వచ్చారు. మూడవరోజు కనుము పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామునే కార్యక్రమాన్ని నిర్వహించి అందరూ సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పుకోవడం కనిపించింది.

నాయకుడు సంతోష్‌కు అరుదైన గౌరవం



నవతెలంగాణ గజ్వేల్

గజ్వేల్ పట్టణానికి చెందిన ఎస్ సీ సంతోష్ కు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వారిచే అరుదైన గౌరవం దక్కింది. గజ్వేల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా కబడ్డీ పోటీలు గజ్వేల్ గడ్డపై విజయవంతంగా ముగి శాయి. త్వరలో జరగబోయే నేషనల్ లెవెల్ పోటీలకు రాష్ట్ర స్థాయి జెట్టును ఎంపిక చేసే అవకాశం సిద్దిపే ట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్‌కు అవకాశం దక్కింది. తెలంగాణలో 33జిల్లాల కబడ్డీ క్రీడాకారులకు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వారిచే గుర్తిం పు పొందిన కబడ్డీ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ లెవెల్ టోర్న మెంట్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ పై అథారిటీ ఇచ్చారు. సిద్దిపేట జిల్లా కబడ్డీ అధ్యక్షులుగా సంతక ం చేసే అవకాశం కల్పించి సర్టిఫికెట్స్‌ని 1000 మందికి పైగా క్రీడాకారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కబడ్డీ రాష్ట్ర టెక్నికల్ ప్యానల్ రంగారెడ్డి విభాగానికి చెందిన రాజు మాట్లాడుతూ గొప్ప అవకాశాన్ని పొందిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ సీ సంతోష్ అంతకం టే గొప్పగా సద్వినియోగం చేసుకు న్నారని జీవితం లో బిగ్గెస్ట్ మైల్ స్టోన్ గా నిలుస్తు ందన్నారు. ఈ సర్టిఫికెట్స్ క్రీడాకారుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చాలా ఉపయోగ పడతాయని తెలిపారు.

ప్రజా సేవతోనే గుర్తింపు

- ఏఫ్ డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-జగదేవపూర్

ప్రజా సేవతోనే గుర్తింపు వస్తుందని మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో కేబి(కామల్ల భూమయ్య) పౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచితంగా వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు. ఇంటింటికీ ఉచిత నీటి క్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవ చేస్తేనే ప్రజలు గుర్తు చేస్తారని, ప్రజా నాయకుడిగా ఎదగాలంటే ప్రజా సేవలే ముఖ్యమన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి ఉచితంగా ఫిల్టర్ వాటర్ క్యాన్లను అందించడం అభినందనీయమన్నారు. అనంతరం భూమయ్య మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతో ఉచిత నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తీగుల్‌కు పూర్వ వైభవం తీసుకరావాలన్నారు. తీగుల్ ఒకప్పుడు క్రీడలకు కేరాఫ్ అని, మళ్లీ నేటి తరం యువత క్రీడలో రాణించి తీగుల్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో పిఎసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య సహకారంతో స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగదేవపూర్, మర్క్యూక్ మండలాల వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తీగుల్ గ్రామం చైతన్యానికి పెట్టింది పేరని, అలాగే క్రీడల్లో ఎంతోమంది ప్రతిభ చాటి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. నేటితరం యువత మళ్లీ తీగుల్‌కు పూర్వవైభవాన్ని తీసుకొచ్చేలా క్రీడల్లో సత్తా చాటి గ్రామానికి పేరు ప్రతిష్ఠలు తీసుకరావాలన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడుతాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని కోరారు. వాలీబాల్ క్రీడల్లో తిగుల్ జట్టు ప్రథమ స్థాయిలో, మార్కుకు జట్టు ద్వితియస్థానంలో నిలిచాయి. క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్ చేతులను మీదుగా బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, వివిధ పార్టీల నాయకులు ఎల్లయ్య, దహనంద్ రెడ్డి, అశోక్, ఎల్లారెడ్డి, భూమయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఐలయ్య, మహేష్, రాజేష్, కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పరశురామ్, ఆంజనేయులు, రాజు పాల్గొన్నారు.

ఉల్లాసంగా సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-రాయపోల్

సంక్రాంతి పండగను మండల పరిధిలో అన్ని గ్రామాలలో ప్రజలందరూ ఉల్లాసంగా సంతోషంగా నిర్వహించుకున్నారు. సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా మూడు రోజులు నిర్వహిస్తారు. ఆదివారం భోగి, సోమవారం సంక్రాంతి, మంగళ వారం కనుమగా మూడు రోజులు పండుగను నిర్వహిస్తారు. సంక్రాంతి ప్రత్యేకంగా మహిళలు ఇల్లంతా శుభ్రం చేసి సుందర ంగా ముస్తాబు చేసి తెల్లవారుజామున ఇళ్ళ ముందు వాకిట్లో రంగురంగుల ముగ్గులను ఆకర్షణీయంగా వేసి సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేస్తారు. ఇంటిల్లిపాది నూతన వస్త్రాలను ధరించి ప్రత్యేకంగా పిండి వంటలను చేసి కుటుంబ సభ్యులందరితో ఉల్లాసంగా భోజనం చేస్తారు. పిల్లలు, యువకులు సంక్రాంతి రోజున గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందంగా ఆడుకుంటారు. గాలిపటాలకు ప్రత్యేకత సంక్రాంతి పండుగ. హిందూ సాంప్రదాయం ప్రకారం సంక్రాంతి పండగను చాలా ఘనంగా నిర్వహించుకుంటారు.

జర్నలిస్టుకు పరామర్శ



నవతెలంగాణ మిరు దొడ్డి/దుబ్బాక

రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడిన జర్నలిస్టు కుంభాల రవిని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, జర్నలిస్ట్ మహేష్ పరామర్శించారు. దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలో రవి దోసల నరసింహులును పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తల రూపంలో అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేసిన జర్నలిస్టు రవి త్వరగా కోలుకోవాలని కోరారు. జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని, ప్రైవేటు ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందించాలన్నారు.

పదిలో ప్రథమ స్థానంలో నిలవాలి

- ఎమ్మెల్యే హరీశ్‌రావు
- 10 మంది విద్యార్థులకు ఒకకేర్ టీచర్ ఏర్పాటు
- ప్రధానోపాధ్యాయులతో హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్



నవతెలంగాణ-సిద్దిపేట

నియోజకవర్గంలో పది ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచేలా కల్పికట్టుగా పని చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. మంగళవారం నియోజకవర్గం విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్స్, కస్తూర్బా, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్‌తో ఎమ్మెల్యే టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది ఫలితాల్లో గత స్ఫూర్తి కొనసాగించాలని, సిద్దిపేట నియోజకవర్గం 10వ తరగతి ఫలితాల్లో 100శాతం ఫలితాలు వచ్చే విధంగా సమిష్టి కృషి చేయాలన్నారు. ఎప్పటిలాగా పదవ తరగతి పరీక్ష ఫలితాల పై ద్రుష్టి పెట్టాలని సూచించారు. సిద్దిపేటకు ఉన్న ప్రతిష్ట గౌరవాన్ని కొనసాగించాలన్నారు. ఇప్పటికే సెలబస్ పూర్తి అయి ప్రత్యేక తరగతులు మొదలు కావచ్చని, ప్రభుత్వ పాఠశాలలు అంటే పేద పిల్లలు ఎక్కువ గా ఉంటారని, ఈ సమయం లో వారికీ మనం ఆత్మవిశ్వాసం నింపాలన్నారు. ఇప్పటినుండే ఫలితాల పై ప్రణాళిక తయారు చేసుకోవాలని, ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఇంటి వద్ద పిల్లలు ఫోన్ లు వాడకుండా, టివి లు చూడకుండా చెప్పాలని తల్లి తండ్రులతో మీటింగ్ ఏర్పాటు చేసి, మీ పిల్లల చదువు కు ఈ పదవ తరగతి తొలి మెట్టు అని తెలియ చేయాలని సూచించారు. ఇప్పటి నుండి ప్రత్యేక తరగతులు నిర్వహించలని, వారికీ సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేయాలని, అందుకు నా పూర్తి సహకారం అందిస్తా అన్నారు. 10 మంది విద్యార్థులకు ఒక కేర్ టీచర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కేర్ టీచర్స్ తో నేను 15 రోజులకు ఒక సారి మాట్లాడుతానన్నారు. పిల్లల తల్లి తండ్రులకు ఉత్తరం కూడా పంపిస్తా, తల్లీ తండ్రులతో కాన్ఫరెన్స్ నిర్వహిస్తా, ఇలా అన్ని ప్రణాళిక తో గత స్ఫూర్తి తో ముందుకెళ్దామని చెప్పారు. పాఠశాలల వారీగా హెడమాస్టర్స్ తో మాట్లాడి వివిధ అంశాలపై ఆరా తీశారు. త్వరలోనే సమీక్షా నిరహిస్తానని చెప్పారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యా శాఖ నోడల్ అధికారి రామస్వామి, ఎం ఈ వో లు శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, దేశి రెడ్డిలు ఉన్నారు.

విజేతలకు నగదు అందజేత



నవతెలంగాణ-నంగునూరు

టోర్నమెంట్లో గెలుపొందిన టీంకు విన్నర్‌కు రూ.2 వేలు, రన్నర్‌కు రూ.వెయ్యి నగదును ఎంపీటీసీ బెదురు తిరుపతి అందజేశారు. నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో మూడు రోజుల పాటు టోర్నమెంట్ నిర్వహించారు. విజేతలను అభినందించి నగదును పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ బండి ప్రశాంత్, రిత్విక్, సాయి, కన్నయ్య, రాజమల్లు, స్వామి, కిరణ్, రాజు, తిరుపతి, కిషన్, నరేష్ అరవింద్, సురేష్, శేఖరు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సమాజం కోసం జీవించాలి



నవతెలంగాణ -మర్కుకు

ప్రతి ఒక్కరూ తమ మార్గం తామే నిర్మించుకోవాలని, కేవలం తమ కోసమే తాము కాకుండా సమాజం కోసం కూడా జీవించాలని చిన్మయ మిషన్ స్వామి యజ్ఞానంద అన్నారు. మంగళవారం మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో నిర్వహించిన 'ఓ యువత మేలుకో' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రవచనం చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఓ యువత మేలుకో అనే కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి స్వామీజీ మాట్లాడుతూ రామాయణ, మహాభారత ఇతిహాసలను నిత్య జీవితంలో , అన్వయించుకొని ప్రస్తుత జీవితంలో వాటిని శాస్త్రీయ పద్ధతిలో అనుసరించాలన్నారు. చెడు ఆలోచనలే తమ పతనానికి నాందన్నారు. జీవితం సన్మార్గంలో నడవాలంటే గురువుల వద్ద శాస్త్రం అధ్యయనం చేసి జీవితం సుసంపన్నం చేసుకోవాలన్నారు. సరైన విద్యను అభ్యసించి, భావితరాలకు అందించాలన్నారు. కోపం, కోరికలు తగ్గించుకొని జీవితములో ముందుకు సాగాలన్నారు. యువత సంకల్పబలం పెంచుకుంటే జీవితంలో ఏ స్థాయికి అయినా చేరుకోవచ్చని,ఏదైనా సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ ప్రెసిడెంట్ సి.హెచ్.పండరీ, అసిస్టెంట్ గవర్నర్ హరిశంకర్, వి.వి.రమణ, సభ్యులు మల్లేశం, శివ, ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ భాగ్య బిక్షపతి,ఎంపీటీసీ తుమ్మ ధనలక్ష్మి కృష్ణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజ్, గ్రామ నాయకులు నరేష్, వెంకట్ రెడ్డి రెడ్డి, మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ కృష్ణ, గ్రామ యువజన నాయకులు నారని శ్రీధర్, బాలచంద్రం తదితరులున్నారు.

జైపాల్ రెడ్డికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళి



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పించారు.మంగళవారం నంగునూరు మండలం రాంపూర్, ఖానాపూర్ గ్రామాల్లో ఆయన సేవలను స్మరించుకుంటూ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. రాంపూర్ గ్రామంలో ఎంపీటీసీ నితిన్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, ఘనపురం రమేష్,నాయకులు పర్శరాములు, మహిపాల్ రెడ్డి, శ్రీశైలం, రాం రెడ్డి, యాదగిరి, తిరుపతి, భూపతిరెడ్డి, యాదవ రెడ్డి, ఘనపురం కిరణ్, పార్టీ సీనియర్ నాయకులు అనుముల జైపాల్ రెడ్డి, గుండెల్లి యాది మల్లయ్య,రంగా రెడ్డి, పాలెపు కనుకయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



నవతెలంగాణ-మర్కుక్

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం దేశవ్యాప్తంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రజలు సద్వినియోగం సేసుకోవాలని ప్రోగ్రామ్ ఇంచార్జి ఎర్రవల్లి ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేరింది. ఈ సందర్భంగా భారత్ వికసిత్ సంకల్ప యాత్ర ఉజ్వల యోజన, పీఎం స్వనిధి, పీఎం సురక్ష బీమా, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక కేంద్ర పథకాల పై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని ఎస్ఈడి స్క్రీన్ ద్వారా ఆయా శాఖల అధికారుల ద్వారా అట్టడుగు స్థాయి వర్గాల ప్ర జలకు వివరంగా చెప్పేందుకే కార్యక్రమాన్ని రూపొందించారన్నారు.అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మర్కుక్ మండలాధ్యక్షులు టి.రమేష్ గుప్త,శ్రీకాంత్ రెడ్డి, అంగన్వాడి టిచర్లు, ఎఎన్ఎమ్ లు, అశావర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

కాంగ్రెస్‌ను పటిష్టం చేయాలి



నవతెలంగాణ-నంగునూరు

పార్టీ ఎదుగుదల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్ అన్నారు. నంగునూరు మండల పరిధిలోని ఖాతా గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నికకు తప్పెట శంకర్ హాజరై గ్రామ కమిటీని ప్రకటించారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బండారి రాజును ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు సామాన్య ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో గాండ్ల రమేష్, చెలికాని యాదగిరి, బాగు శ్రీకాంత్, జంగిటి శీను, దేవులపల్లి శ్రీకాంత్, శివరాత్రి తిరుపతి, ఆకుల సురేష్, సల్ల నారాయణరెడ్డి, తాడికొండ వెంకటేశ్వర్లు, బూసిరెడ్డి రాజు, కనకయ్య, సల్ల యాదవ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలు తెరవాలి



నవతెలంగాణ-తొగుట

కేంద్ర ప్రభుత్వ పథకాలు బ్యాంకు ఖాతా తీసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని సిద్దిపేట జిల్లా వికసిత్ భారత్ జిల్లా కోఆర్డినేటర్ విభీషణ్ రెడ్డి, సర్పంచ్ తోయేటి ఎల్లయ్య, చెత్రి రాజవ్వ, బొడ్డు నరసింహులు యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని గోవర్ధనగిరి,వర్ధరాజు పల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల కోసం బ్యాంకు ఖాతా తీసుకోవడం ఎంతో అవసరం అన్నారు.బ్యాంకుల వల్ల ఉప యోగాలు,ఖాతాను ఎలా వాడాలి,కుటుంబ బడ్జెట్, వ్యక్తి బడ్జెట్,బ్యాంక్ ఖాతా రకాల గురించి వివరిం చారు.ఈ -కె వైసి,నామినీ ప్రాముఖ్యత,భీమా రకా లు,పీఎం ఎసిబివై (ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన)పిఎంజెజె బివై (ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన) ఏపీవై (అటల్ పెన్షన్ యోజన) ఎస్ఎస్వై (సురక్ష సమృద్ధి బీమా యోజన) ఉజ్వల,ఆయుష్మాన భారత్,విష్వకర్మా యొజన పలు మొదలగు బీమా రకాలు,రుణాలు, రైతులు పంట రుణాలు,ముద్రా రుణాలు,వ్యక్తిగత రుణాలు,డిజిటల్ లావాదేవీ లు,రూపాయి ఎటిఎం కార్డ్ యుటిలిటీస్ గురించి చర్చించి నట్లు తెలి పారు.వాటా,అంబుడస్మెన్ ప్రాముఖ్యత "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా"ఆర్థిక అక్షరాస్యత శిబిరం యొక్క ప్రాముఖ్యత మొదలైన వాటి గురించి వివ రించి నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ ఫణి,పవన్ కుమార్,వైద్య అధి కారి రాధా కిషన్,హెల్త్ సూపర్వైజర్ శ్యామల, ఎంఎల్ హెచ్పి పులి అఖిల,ఎఎన్ఎం స్వప్నఅని త, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాస్,వెంకట లక్ష్మి, ఉపసర్పచ్ లు,వార్డు సభ్యులు,అంగన్ వాడి టీచర్స్ లు,ఎఫ్ ఎలు,వివోలు,ఆశా కార్యకర్తలు, సిఎఫ్ఎల్ కో ఆర్డినేటర్స్ బి.స్వామి.ఎ.శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మద్దూరులో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-మద్దూరు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మద్దూరు మండల కేంద్రంలో సోమవారం వినాయక కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జనార్దన్ రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరై ప్రథమ స్థానంలో నిలిచిన అల్ల కల్పన, ద్వితీయ బహుమతి సూర హన్సిక, తృతీయ బహుమతి గర్నేపల్లి సౌమ్య గెలుపొందడంతో వారికి బహుమతులను ప్రదానం చేశారు. బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, మాజీ ఎంపీటీసీ బూర్గు నరసింహులు గౌడ్, గ్రామస్తులు రాచకొండ సాయిలు,బోయిని మనోహర్, జగదీశ్వర్ గుప్త, బూరుగు రాజు, కొరిగింజ బాలేశ, తాటికొండ సిద్ధిరాములు, క్షీరసాగర రాజేశం, వినాయక కమిటీ కన్వీనర్ ఇరుమల్ల సతీష్, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతయ్య పాల్గొన్నారు.

మల్లన్నసాగర్ పెండింగ్ కాల్వల నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గంలో మల్లన్న సాగర్ కాలువల నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టాలని కోరుతూ మంగళవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్త మ్ కుమార్‌ను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం లో మల్లన్న సాగర్ ప్రాజెక్టు ద్వారా సుమారు ఒక లక్ష 30 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో... నిర్మించిన కాలువల ప్రణాళికను మంత్రికి వివరించారు. నియోజకవర్గంలో దుబ్బాక చేగుంట తదితర పలుచోట్ల నిలిచిపోయిన ఉప కాల్వల నిర్మాణాలు కొనసాగడం లేదని మంత్రికి విన్నవించారు. ఇందుకు సంబంధించిన విషయంపై ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ విషయంపై గత వారం రోజుల కిందట కలెక్టరేట్లో నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్షించిన అంశాలను, పలుచోట్ల ల్యాండ్ ఇష్యు సంబంధించిన అంశాల ను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు త్వరలోనే మల్లన్న ప్రాజెక్టు ఉపకాల్వల నిర్మాణ పూర్తి చేయాలన్నారు. దుబ్బాక అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

విద్యుద్ఘాతానికి మహిళ బలి



నవతెలంగాణ-కొండపాక

కొండపాక గ్రామానికి చెందిన కాశ బోయిన లక్ష్మి అనే మహిళ ప్రమాదవశాత్తు విద్యుదాఘా తానికి గురై మృతి చెందిన సంఘటన సోమవా రం రాత్రి జరిగింది. కొండపాకకు చెందిన లక్ష్మీ సోమవారం రాత్రి ఇంట్లో నీళ్లు వేడి చేయడం కోసం పెట్టిన వాటర్ హీటర్ తగలడంతో కరెంట్ షాక్ గురై తీవ్ర గాయాలు కావడంతో సిద్దిపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. లక్ష్మి మృతి చెందిన విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, సర్పంచ్ చిట్టి మాధురి మంగళవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. పదివేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు.

గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



నవతెలంగాణ-మిరుదొడ్డి

అభివృద్ధి చెందిన దేశంతో పాటు సంపన్న భారతదేశంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బ్యాంక్ మేనేజర్ గేమ్ నాయక్. దుబ్బాక నియోజకవర్గం లోని మిరుదొడ్డి మండలం లింగుపల్లి, కస్లాబాద్ గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్నటువంటి బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ గేమ్ నాయక్ సూచించారు. ఎవరికైనా ప్రమాదం జరిగినప్పుడు తక్కువ ప్రీమియంతో ఎక్కువ లబ్ది పొందే అవకాశం ఉంటుందన్నారు. మహిళా సంఘాల సభ్యులు, రైతులు బ్యాంకులో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పథకాలను ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన వికసితభారత సంకల్ప యాత్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు ఇండియన్ గ్యాస్ గ్యాస్ ప్రొఫెసర్ సోమయ్య, ఏఎన్ఎం పద్మ వివో ఏ మహేష్ ఆశ వర్కర్ బలమని పాల్గొన్నారు

కాంగ్రెస్‌లో చేరిన చక్రధర్‌గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేట

రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ అధినేత గాదగోని చక్రధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీలో అవకాశం కల్పించిన తెలంగాణ ఉద్యమకారుడు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి విధేయుడిగా ఉంటూనే, సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్వరాజు సత్యం పాల్గొన్నారు.

స్వేరో చిన్ని కృష్ణకు ఘన సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

ఇటీవల గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 49వ ఇంటర్ కబడ్డీ పోటీలకు స్పోకెమెన్‌గా వ్యవహరించిన మర్కుక్ మండలం చేబర్తి గ్రామ యువ నాయకుడు చిన్ని కృష్ణను ఘనంగా సన్మానించారు. గజ్వేల్ డివిజన్ స్వేరోస్ అధ్యక్షులుగా విధులు నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న చిన్ని కృష్ణ సిద్దిపేట జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శుభ సందర్భంగా గజ్వేల్ లో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్ని క్రిష్ణకు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, ప్రధాన కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ఆకునూరు, కాశ గుడిసెలు గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ కల్యాణం పరుశరాములు, మహమ్మద్ సాయి బెల్లి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ పద్మ-ఏకానందం మృతుల కుటుంబాలను మంగళవారం పరామర్శించారు. ఆ రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాశ గుడిసెల సర్పంచ్ షేక్ సమీర్,ఏఎంసీ డైరెక్టర్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు తాటికొండ సదానందం, రజక సంఘం నియోజకవర్గ ఇంచార్జి పోరండ్ల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల నాయకులు కలవల రాజిరెడ్డి, శనిగరం లక్ష్మణ్, కొంక వెంకటేశ్వర్లు, తాటికొండ సుభాష్, శనిగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవయువ యూత్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని నవయువ యూత్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ బండి వేణు యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నవ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. రెండో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, నాయకులు మానాల రవి,ధోనే వెంకటేశ్వర్ రావు,మెట్ట నాగరాజు,తిప్పారపు సురేష్ పాల్గొన్నారు

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో అయోధ్య ప్రాణ ప్రతిష్ఠ అక్షింతల ఊరేగింపు మహోత్సవాన్ని సర్పంచ్ కరివేద విజయలక్ష్మీ మంగళవారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం డప్పుచప్పుళ్లతో అయోధ్య అక్షింతలను ఇంటింటా పంపిణీ చేశారు. వార్డ్ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

సంప్రదాయ ముగ్గులకు బహుమతులు



నవ తెలంగాణ - సిద్దిపేట

మక ర సంక్రా ంతి సందర్భంగా 42వ వార్డు లో మహిళలు వారివారి ఇంటి ముందు వేసిన ముగ్గులను పరిశీలించి, తెలంగాణ సంప్రదాయంగా ఉన్న ముగ్గులను సెలెక్ట్ చేసి బహుమతులను అందించినట్లు 42 వ వార్డు కౌన్సిలర్ కాటం శోభ రఘురామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-తొగుట

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మగ్గం వర్క్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని నాబార్డు డీడీఎం కృష్ణ తేజ్ అన్నారు. మంగళవారం మండ లంలోని గణపూర్ గ్రామంలో నాబార్డ్ సహకారంతో ఐఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 30 మంది మహిళలకు మగ్గం వర్క్ శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్ఎచ్జి మహిళలకు సర్టి ఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్క డ నేర్చుకున్న శిక్షణను రోజూ ప్రాక్టీసు చేస్తేనే మరింత అనుభవం ఉంటుందన్నారు.లేదంటే మర్చిపోయే అవకాశం ఉందన్నారు.ప్రతి ఒక్క మహిళ మగ్గం వర్క్ వ్యాపారాన్ని స్థాపించడానికి బ్యాంకుల ద్వారా లోన్ పొందాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కె.రాజలింగం, సిఏ రాజశేఖర్,మహిళ లు తదితరులు పాల్గొన్నారు.



అనుమానాస్పదంగా వివాహిత ఆత్మహత్య

నవ తెలంగాణ- రాయపోల్

అనుమానాస్పదంగా వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం చిన్నమాసాన్‌పల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల పరిధిలోని చిన్నమాసాన్‌పల్లి గ్రామానికి చెందిన గుడుగు సుధారాణి(30) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేది. సోమవారం సుధారాణి పెద్ద కుమారునితో కలిసి బంధువుల దశదినకర్మ కార్యక్రమానికి గజ్వేల్‌కి వెళ్లింది. తిరిగి అమ్మగారి గ్రామమైన ఆరేపల్లికి వచ్చారు. అనంతరం సాయంత్రం సుధారాణి భర్త ద్విచక్ర వాహనంపై చిన్న కుమారుడిని వెంటబెట్టుకుని భార్య, పెద్ద కుమారుడిని తీసుకెళ్లడానికి ఆరెపల్లికి వచ్చాడు. అక్కడికి రాగానే చిన్న కుమారుడు వారి అమ్మగారి ఇంటిలోపలికి రానని మారాం చేయడంతో సుధారాణి భర్త నర్సింలు చిన్న కుమారుడని వారి గ్రామం చిన్న మాసాన్‌పల్లిలో దించి, మరల ఒక్కడే భార్య, పెద్ద కుమారుడిని తీసుకురావడానికి ఆరేపల్లికి వచ్చాడు. అక్కడికి రాగానే తన భార్య సుధారాణిని ఇక్కడే ఉంటావా మన ఇంటికి వెళ్దాం పద అంటూ భూతులు తిట్టుకుంటూ గొడవ పడుతూ ద్విచక్ర వాహనంపై చిన్న మాసాన్ పల్లి గ్రామానికి తీసుకువెళ్లాడు. ఇంటికి వచ్చిన తర్వాత మంగళవారం 1:30 గంటలకు సుధారాణి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆరేపల్లిలోని తండ్రి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే సుధారాణి తండ్రి అరిగే యాదయ్య ఇతర కుటుంబ సభ్యులు చిన్న మాసాన్ పల్లి గ్రామం వచ్చి చూసేసరికి సుధారాణి మృతి చెందింది. పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. భార్యాభర్తలు గొడవపడి మా అల్లుడు నర్సింలు నా కూతురు సుధారాణి మృతికి కారణమని అనుమానం వ్యక్తం చేస్తూ, పూర్తి విచారణ చేపట్టి తగు న్యాయం చేయగలరని మృతురాలి తండ్రి అరిగే యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.



మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ



నవతెలంగాణ-తొగుట

మృతుడి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మదర్ సాబ్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు వారి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించి చిక్కుడు రాజు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబ సభ్య లను అన్ని విధాలుగా బిఆర్ఎస్ పార్టీ పక్షాన సానుభూతి తెలియజేస్తూన్నామని అన్నారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల శ్రీలత స్వామి,మాజీ గ్రామ సర్పంచ్ బరంకల రాజయ్య,వార్డ్ సభ్యులు జలీల్, బోయిని బాలరాజు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు వంగ కనకయ్య, బూత్ కమిటీ అధ్యక్షుడు,చిక్కు డు శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు బరంకల కరుణా కర్, యూత్ ఉపాధ్యక్షుడు బరంకల దయాకర్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు లింగాల ప్రశాంత్, బరంకల స్వామి, గుడిసె బాబు, దూలం నవీన్ గౌడ్, రాములు గౌడ్, చిక్కుడు గాలి, చిక్కుడు విజయ్, సయ్యద్ మోదీను తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతూ మహిళా ఉరేసుకుని ఆత్మహత్య

నవతెలంగాణ హవేలీ ఘనాపూర్

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మానసికంగా జీవితంపై విరక్తి చెంది తెల్లవారుజామున ఇంటి పక్కన చెట్టుకు ఉరి వేసుకుని ఓ మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. హవేలీఘనాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మెదక్ పట్టణంలోని ఔరంగాబాద్ ఒకటో వార్డుకు చెందిన ఎర్ర చంద్రకళ(48) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి పరిసర ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డది. ఆమె కుమారుడు ఎర్ర విజయ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు.



పంటల పరిశీలన

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలోని నందారం గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మంగళవారం పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో వేసిన పంటల యొక్క నమోదు ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆలస్యంగా నాట్లు వేసుకోవడం వలన పంట కోత సమయంలో వడగళ్ల బారిన పడి నష్టపోయే అవకాశం ఉంటుందని అన్నారు. కావున రైతులు సకాలంలో పంటలను నాటుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగరాజు, ఏఈవో శేఖర్, రైతులు, తిరుపతి, గంగ్య ,రవి తదితరులు పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనం అదుపు తప్పి దంపతులకు తీవ్ర గాయాలు

నవ తెలంగాణ మిరు దొడ్డి

ద్విచక్ర వాహనం అదుపు తప్పి దంపతులకు తీవ్ర గాయాలైన ఘటన మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక మండలం తిమ్మాపురం నుంచి మెదక్ జిల్లా రామాయంపేట కు వెళు _న్నద్విచక్ర వాహనంపై వెళ్తున్న దంపతులు అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్నటువంటి డ్రైనేజీలో పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వాహనదారుడికి తీవ్ర గాయాలు కావడంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో చికిత్స నిమిత్తం తరలించారు.